క్లుప్తంగా

బతుకమ్మ వేడుకలు



పాఠశాలలో బతుకమ్మ వేడుకలు

గంగాధర: రామడుగు మండలం వెలిచాల గ్రామంలోని సరస్వతి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో ఆదివారం బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు రంగురంగుల పూలతో బతుకమ్మ పేర్చి ఆడిపాడారు. పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాస్, కరస్పాండెంట్ ఉప్పుల సత్యం, మాజీ సర్పంచు వీర్ల రవీందర్‌రావు, పర్శరాం తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



నగదు అందిస్తున్న నాయకులు

గంగాధర: ఇటీవల ఆత్మహత్యకు పాల్పడిన మండలంలోని గట్టుభూత్కూర్ గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు బొల్లి రమేశ్ కుటుంబానికి పద్మశాలీ గంగాధర మండల సంఘం అండగా నిలిచింది. వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల ప్రసాద్ ఆధ్వర్యంలో రూ.పదివేలు సేకరించి రమేశ్ కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు లచ్చయ్య, నర్సయ్య, బండారి గంగ మల్లేశం, వేముల శ్రీధర్, రవీందర్ పాల్గొన్నారు.

త్రోబాల్ జట్టుకు జీల సరిత ఎంపిక



పీఈటీలతో సరిత, తోటి క్రీడాకారులు

గన్నేరువరం: అండర్–19 త్రో బాల్ రాష్ట్ర జట్టుకు మండలంలోని సాంబయ్యపల్లె గ్రామానికి చెందిన జీల సరిత ఎంపికైంది. సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఆదివారం ఎంపిక పోటీలు నిర్వహించారు. సరిత సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లోని ఎడ్యుకేషన్ హబ్‌లో ఇంటర్ సెకండియర్ చదువుతోంది. ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచింది. త్వరలో తమిళనాడులో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననుంది. క్రీడలపై ఉన్న ఆసక్తిని గమనించిన గ్రామానికి చెందిన, గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ అన్నాడి శ్రీనివాస్‌రెడ్డి ప్రోత్సాహంతో ఈస్థాయికి చేరుకుందని సరిత సోదరుడు కుమార్‌యాదవ్ తెలిపారు.

పోస్టర్ ఆవిష్కరణ

కరీంనగర్: కరీంనగర్‌లోని అంబేడ్కర్ స్టేడియంలో నవంబర్ 4న కుల, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరుగనున్న తెలంగాణ ప్రజాగర్జన బహిరంగ సభ వాల్‌పోస్టర్‌ను ఆదివారం ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, మేయర్ వై.సునీల్‌రావు క్యాంపు ఆఫీస్‌లో ఆవిష్కరించారు. కుల,ప్రజా సంఘాలు మంచి కార్యక్రమం తీసుకున్నందుకు వినోద్‌కుమార్ నాయకులను అభినందించారు. కేంద్రం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ, మైనార్టీలకు రిజర్వేషన్లు ప్రకటించాలన్నారు. బహిరంగ సభకు కుల, ప్రజా సంఘాలు, కార్మికులు, కవులు, మేధావులు హాజరు కావాలని తెలిపారు. నాయకులు ఆనంద్, సత్తన్న, మహమ్మద్ షుక్రొద్దీన్, ఎండీ బషీర్, రమేశ్‌గౌడ్, అజయ్, స్వరూప, లత, మల్లన్న పాల్గొన్నారు.

కొలువుదీరిన అమ్మవారు

జమ్మికుంట: పట్టణం, మండలంలోని గ్రామాల్లో శ్రీదుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. భక్తులు డప్పుచప్పుళ్ల మధ్య దుర్గామాత విగ్రహాలను ఊరేంగిపుగా తీసుకువచ్చి ప్రతిష్ఠించారు. వేదపండితులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

గంగాధర: గంగాధర, రామడుగు మండలాల్లో దుర్గామాత మండపాల్లో విగ్రహ ప్రతిష్ఠాపన ఘనంగా నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పూజలు నిర్వహించారు.

ఇల్లందకుంట: ఇల్లందకుంట శ్రీసీతారామచంద్ర స్వామి దేవస్థానంలో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. అర్చకులు శేషం రామాచార్యులు, శేషం వంశీధరచార్యులు ఉత్సవమూర్తులకు పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.సుధాకర్, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

శంకరపట్నం: మండలంలోని వివిధ గ్రామాల్లో దుర్గామాత విగ్రహాలు ఆదివారం కొలువుదీరాయి. కన్నాపూర్‌లో దుర్గామాత విగ్రహానికి భక్తులు పూజలు చేశారు.



శ్రీదుర్గామాత ప్రతిష్ఠాపనలో పూజలు చేస్తున్న భక్తులు



రామడుగు మండలం గోపాల్‌రావుపేటలో భక్తుల పూజలు



శంకరపట్నం: కన్నాపూర్‌లో పూజలుచేస్తున్న భక్తులు



ఇల్లందకుంట: పంచామృతాభిషేకం చేస్తున్న అర్చకులు

డీటీఎఫ్ మహాసభలకు తరలిన నాయకులు



సభకు తరలివెళ్తున్న డీటీఎఫ్ నాయకులు

ఇల్లందకుంట: మహబూబ్‌నగర్ జిల్లాలో ఈ నెల 15 నుంచి 17తేదీ వరకు నిర్వహించే రాష్ట్ర విద్యా మహాసభలకు ఆదివారం మండలం నుంచి రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ పి.ఈశ్వర్‌రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ఎస్.సంపత్, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, రాష్ట్ర, జిల్లా కౌన్సిలర్లు ఎం.సదానందం, రాజిరెడ్డి, నాయకులు శ్రీకాంత్, చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, వెంకటస్వామి, రమేష్, చంద్రమౌళి తరలివెళ్లారు.

పరామర్శ

గన్నేరువరం: మండలంలోని గుండ్లపల్లికి చెందిన ఏఎన్‌ఎం ముల్కల సుజాత ఇటీవల మృతి చెందగా ఆమె కుటుంబసభ్యులను ఆదివారం సహకార సంఘం చైర్మన్ తన్నీరు శరత్‌రావు పరామర్శించారు. వెంట టీసీపీఎస్‌ఈఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మాండ్ల భాస్కర్, హన్మాండ్ల రాజవీరు, ముల్కల అజయ్, విజయ్‌రాజు పాల్గొన్నారు.

హుజూరాబాద్‌ను జిల్లాగా ప్రకటించాలి



మాట్లాడుతున్న హుజూరాబాద్ జిల్లా సాధన సమితి నాయకులు

హుజూరాబాద్: హుజూరాబాద్‌ను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేస్తూ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకోవాలని హుజూరాబాద్ జిల్లా సాధన సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. హుజూరాబాద్‌కు సమీపంలోని 13 మండలాలను కలిపి జిల్లా కేంద్రంగా మార్చాలన్నారు. హుజూరాబాద్ జిల్లా ప్రకటన పెండింగ్‌లో ఉందని, తక్కువ వైశాల్యం, జనాభా ఉన్న ప్రాంతాలను జిల్లాలుగా ప్రకటించి హుజూరాబాద్‌ను విస్మరించటం సరైంది కాదన్నారు. సమావేశంలో నాయకులు రత్నం, రాజన్న, రవీందర్, వెంకటరాజం, జనార్దన్, శేఖర్, రమేశ్, ప్రభాకర్, సతీశ్, సతీశ్, వెంకన్న, కుమార్, రఫీ, స్వామి, బుచ్చయ్య, ఓదెలు, రామ్‌రాజేశ్వర్, రాంసారయ్య, అమరేందర్, రవీందర్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌ను తరిమికొట్టాలి

మానకొండూర్: బీఆర్‌ఎస్‌ను తరిమి కొట్టాలని కాంగ్రెస్ పార్టీ మానకొండూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. తనపై నమ్మకంతో కాంగ్రెస్ ఎమ్మెల్యేగా మొదటి లిస్టులో తనపేరు ప్రకటించడం సంతోషంగా ఉందన్నారు. టికెట్టు ఇచ్చినందుకు ఏఐసీసీ అధ్యక్షుడు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, పార్టీ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందన్నారు. రాష్ట్రంలో పింఛన్ తీసుకుంటున్న ప్రజలే ప్రభుత్వంపై తిరగబడుతున్నారని అన్నారు. కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ పార్టీని గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ రమణారెడ్డి, నందగిరి రవీంద్రచారీ, రమణారెడ్డి, ఎస్ ఎల్‌గౌడ్, ఉపేందర్‌రెడ్డి, తాళ్లపల్లి సంపత్‌గౌడ్, సాయిరి దేవయ్య, రామిడి తిరుపతి, రామిడి తిరుమల్‌రెడ్డి, మీస సత్యనారాయణ, మల్లికార్జున్, అశోక్, ఓదెలు, గసికంటి సంపత్, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కవ్వంపల్లి సత్యనారాయణ

కాంగ్రెస్ నాయకుల సంబరాలు

శంకరపట్నం: మానకొండూర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా కవ్వంపల్లి సత్యనారాయణ పేరును కాంగ్రెస్ ప్రకటించడంతో మండల కేంద్రంలో ఆదివారం నాయకులు టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈకార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, నాయకులు బస్వయ్య, మాజీ సర్పంచులు తిరుపతి, రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపు దిశగా కార్యకర్తలు పనిచేయాలి

జమ్మికుంట: రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు ప్రతి కార్యకర్త పని చేయాలని జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న అన్నారు. ఆదివారం మున్సిపల్ పరిధి కొత్తపల్లిలో 30వ వార్డు బూత్ లెవల్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొలుగూరి సదయ్య, సీనియర్ నాయకుడు దేశిని అయిలయ్య, నియోజకవర్గ మైనార్టీ సెల్ చైర్మన్ సలీం పాషా, ఎన్‌ఎస్‌యూఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్రాన్, ఎన్‌ఎస్‌యూఐ నాయకులు బిసాడి వంశీతోపాటు బూత్ లెవల్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పట్టణ అధ్యక్షుడు వెంకన్న

కాంగ్రెస్‌తోనే అన్నివర్గాల అభివృద్ధి సాధ్యం

హుజూరాబాద్‌రూరల్: కాంగ్రెస్ పార్టీతోనే ప్రజా సంక్షేమాభివృద్ధి సాధ్యమని పార్టీ సీనియర్ నాయకుడు, మండలంలోని జూపాక గ్రామశాఖ అధ్యక్షుడు దాసరి సదయ్య అన్నాడు. ఆదివారం గ్రామంలో మాట్లాడుతూ... ఆరు గ్యారెంటీ పథకాలను కాంగ్రెస్ పక్కాగా అమలు చేస్తుందన్నారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాషబోయన రాజయ్య, చేపూరి ఐలయ్య, ఎంజాల అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ మేనిఫెస్టోపై సంబరాలు



హుజూరాబాద్‌లో బీఆర్‌ఎస్ నాయకుల సంబరాలు



జమ్మికుంట పట్టణంలో...



మానకొండూర్‌లో...



తిమ్మాపూర్‌లో....

హుజూరాబాద్: బీఆర్‌ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టోను హర్షిస్తూ ఆదివారం పట్టణంలో బీఆర్‌ఎస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. బడుగు, బలహీన వర్గాలు, రైతాంగం, మహిళలకు చేయూతనందించేలా పథకాలను ప్రకటించడం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

జమ్మికుంట: బీఆర్‌ఎస్ అధ్యక్షుడు, సీఎం కేసీఆర్ ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించిన సందర్భంగా పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద పార్టీ శ్రేణులు ఆదివారం సంబరాలు జరుపుకున్నారు. మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ... రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలకు సంక్షేమం, అభివృద్ధిని అందించే దిశగా మేనిఫెస్టో ఉందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ దేశిని స్వప్నకోటీ, పీఏసీఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, జెడ్పీటీసీ డాక్టర్ శ్రీరాంశ్యామ్, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తిమ్మాపూర్: బీఆర్‌ఎస్ మేనిఫెస్టోను సీఎం కేసీఆర్ ప్రకటించడంతో పార్టీ తిమ్మాపూర్ మండల అధ్యక్షులు రావుల రమేశ్, రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో నాయకులు, వైస్ ఎంపీపీ వీరారెడ్డి, మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఉపసర్పంచులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు

మానకొండూర్: బీఆర్‌ఎస్ మేనిఫెస్టోపై నాయకులు మండల కేంద్రంలో టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ముంజంపల్లి సర్పంచ్ రామంచ గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ప్రజల సంక్షేమం ఆర్థికాభివృద్ధి చెందేదిగా ఉందన్నారు. పింఛన్ దశలవారీగా రూ.ఐదువేలకు పెంచడం, నాలుగు వందలకు గ్యాస్ సిలిండర్లు, రైతుబంధు రూ.పదహారు వేలకు పెంచడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో నాయకులు పడాల శంకరయ్య, ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, పిట్టల మధు, బొల్లం శ్రీనివాస్, అడప రమేష్, చామంతుల శ్రీనివాస్, రహమత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

శంకరపట్నం: బీఆర్‌ఎస్ ఎన్నికల మేనిఫెస్టోను ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించడంతో ఆదివారం మండల కేంద్రంలో నాయకులు సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మహిపాల్, ఎంపీటీసీ తిరుపతయ్య, నాయకులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ మేనిఫెస్టో అమలు సాధ్యంకానిది



మాట్లాడుతున్న ఆరెపల్లి మోహన్

మానకొండూర్: బీఆర్‌ఎస్ మేనిఫెస్టో సిగరేట్ డబ్బాలోని కవర్ లాంటిది, అమలుసాధ్యం కానిదని బీజేపీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ అన్నారు. బీజేపీలో చేరి ఆదివారం తొలిసారిగా మానకొండూర్‌కు రావడంతో కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ర్యాలీ నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డితో కలిసి పార్టీ కార్యాలయం ప్రారంభించి కార్యకర్తలతో మాట్లాడారు. బీఆర్‌ఎస్ మూడుసార్లు మేనిఫెస్టో చేపట్టి అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ అభ్యర్థులు స్థానికులే కాదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులతోనే గ్రామాల్లో అభివృద్ధి పనులు చేస్తున్నారని మండిపడ్డారు. నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే చర్చకు రావాలని డిమాండ్ చేశారు. మానకొండూర్‌లో బీజేపీ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో జగన్‌రెడ్డి, వెంకటరెడ్డి,నాగేశ్వర్‌రెడ్డి, ప్రవీణ్, జగన్, భాస్కర్, వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు వివరించాలి

గంగాధర: బీఆర్‌ఎస్ ప్రభుత్వం రెండు పర్యాయాలు ప్రవేశపెట్టి అమలు చేసిన పథకాలతో పాటు మూడోసారి అధికారంలోకి రాగానే చేపట్టే సంక్షేమ పథకాల గూర్చి ప్రజలకు వివరించి రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషి చేస్తామని బీఆర్‌ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ద్యావ మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. చొప్పదండి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్ గెలుపు కోసం ఆరు మండలాల కార్యకర్తలు, నాయకులు ఇంటింట ప్రచారం నిర్వహించాలని పిలుపునిచ్చారు. ప్రతిపక్షాలు గెలుపు కోసం అమలుకాని హామీలు ప్రకటిస్తున్నారని విమర్శించారు. సమావేశంలో నాయకులు సాయిల్ల సంతోష్, ఎండీ అక్బర్, మునుగూరి రాకేశ్, సిరవేని శ్రీకాంత్, మందాల వరుణ్, సముద్రాల ఓంకార్, ఆంజనేయులు, కరుణాకర్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1986-87 పదోతరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా ఒకరినొకరూ ఆప్యాయంగా పలకరించుకుంటూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు.

అంగరంగ వైభవంగా శ్రీచక్ర ఊరేగింపు

గన్నేరువరం: మండలంలోని ఖాసీంపేట గ్రామం శ్రీమానసాదేవి ఆలయంలో ప్రతిష్ఠించే శ్రీచక్రంను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం గుండ్లపల్లి నుంచి ఊరేగింపుగా తీసుకొచ్చారు. ఈసందర్భంగా ఆలయ పూజారి మామిడాల నాగసాయిశర్మ ప్రత్యేక పూజలు చేశారు. గుండ్లపల్లి నుంచి గునుకులకొండాపూర్, జంగపల్లి, హన్మాజిపల్లె, మైలారం, గన్నేరువరం, మాదాపూర్, పారువెల్ల, వడ్లూరు గ్రామాల మీదుగా శ్రీమానసాదేవి ఆలయం వరకు మహిళల కోలాటం, ఒగ్గుడోలు కళాకారుల నృత్యాల మధ్య ఊరేగింపు సాగింది. ఆయాగ్రామాల భక్తులు మంగళహారతులతో స్వాగతం పలుకుతూ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ నెల 18 నుంచి 20వ తేదీ వరకు ఆలయంలో శ్రీచక్ర ప్రతిష్ఠ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, సహకార సంఘం చైర్మన్ తన్నీరు శరత్‌రావు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి బొడ్డు సునీల్, ఎంపీపీ లింగాల మల్లారెడ్డి, జెడ్పీటీసీ మాడుగుల రవీందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్, కాంగ్రెస్, బీజేపీ మండల అధ్యక్షులు వెంకన్న, ఉపేందర్‌రెడ్డి, శంకర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





